సంపుటి: 1 | సంచిక: 282 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in గురువారం, 11 మే 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# ప్రతి గింజా కొనేవరకు జనసేన పోరాటం

## పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన పవన్

- ధాన్యం అమ్ముకోలేక రైతుల ఆవేదన
- తడిసిన ధాన్యం అమ్మకాల్లో ఆలస్యం
- పవన్ కల్యాణ్ ముందు కన్నీరుమున్నీరైన అన్నదాతలు

రాజమండ్రి,మే10 (యదార్థవాది): ధాన్యం ఎంత పండిరచినా ఐనకాడికి ధాన్యం అమ్ముకునే పరిస్థితులు వచ్చాయంటూ జనసేనాని పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తడిసిన ధాన్యం అమ్ముకునేందుకు నానా తిప్పలు పడుతున్నారని అన్నారు. రైతులతో సుదీర్ఘంగా మాట్లాడిన పవన్.. రైతులు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.. అకాల వర్షాల వల్ల కలిగి పంట నష్టంతో పాటు.. ధాన్యం కొనుగోళ్లలో ఎదుర్కొంటున్న సమస్యలను పవన్ రైతులు దృష్టికి తీసుకెళ్లారు..తూర్పు గోదావరి జిల్లాలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పర్యటించారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని కడియం ఆవలో అకాల వర్షాలతో పంటలు దెబ్బ తిన్న రైతాంగాన్ని పరామర్శించి, మొలకలు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు.. మీరు వస్తున్నారని ధాన్యం కొనుగోలు వేగవంతం చేశారని పవన్‌కి రైతులు తెలిపారు. అన్నదాతలకు న్యాయం జరిగే వరకు పోరాడతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ఇంకా కోతలు కోయాల్సి వుందని, గోనె సంచులు ఇవ్వడంలేదు గోడు వెళ్లబోసుకున్నారు.. నూక, ట్రాన్స్ పోర్ట్ పేరుతో రైతులని మిల్లర్లు దొచేస్తున్నరని పవన్ కళ్యాణ్ ముందు కన్నీరుమున్నీరయ్యారు.. అంతకుముందు రాజమండ్రి విమానాశ్రయం చేరుకున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికాయి జనసేన శ్రేణులు.. అక్కడి నుంచి రాజమండ్రి నగరం బొమ్మూరు రాజావోలు మీదుగా రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలోని ఆవ భూములలో దెబ్బ తిన్న వ్యవసాయ భూములు పరిశీలించి రైతులను మాట్లాడారు పవన్. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టాన్ని రైతులు పవన్ కళ్యాణ్ కు వివరించారు.

# కర్ణాటకలో ముగిసిన పోలింగ్

### 70 శాతం వరకు ఓటింగ్

### పలుచోట్ల వీవీ ప్యాట్లు, ఈవీఎంల ధ్వంసం

### ఓటు హక్కు వినియోగించుకున్న నేతలు, సినీ ప్రముఖులు



బెంగళూరు,మే10(యదార్థవాది): కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ముగిసింది. సాయంత్రం ఐదు గంటలకే 66 శాతం పోలింగ్ జరిగింది. ఆరు గంటల వరకు 70 శాతానికి నమోదయినట్లుగా తెలుస్తోంది. సాయంత్రం ఆరు గంటల వరకూ క్యూలో ఉన్న వారికి ఓటు హక్కు కల్పిస్తున్నారు. ఓటింగ్ శాతం మరితం పెరిగే అవకాశం ఉంది. మొత్తంగా ఎంత శాతం ఓటు హక్కు నమోదయిందన్నది గురువారం ఉదయానికి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.రాజకీయ, సినీ ప్రముఖులు ఉదయాన్నే ఓటు హక్కు వినిగించుకున్నారు. ఉదయం 7.00గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు మందకొడిగా కొసాగింది. మధ్యాహ్నం నుంచి యువత పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఓటు వేశారు. దీంతో తర్వాత పోలింగ్ బూత్ ల వద్ద బారులు కనిపించాయి. బిజెపి నేతలు యెడ్యూరప్ప, సిఎం బసవరాజ్ బొమ్మై తదితర నేతలతో పాటు కాంగ్రెస్ నేతలు షెట్టార్, డికె శివకుమార్, సిద్దరమాయ్యలు ఓటేశారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి,ఆయన సతీమణి సుధా నారాయణమూర్తిలు కూడా ఉదయమే ఓటేశారు. అయితే, కర్నాటక గ్రామీణ ప్రాంతాల్లో భారీగా పోలింగ్ నమోదయ్యింది. మాండ్యా, రామనగర, మైసూర్ జిల్లాల్లో గతంలో కంటే ఎక్కువ పోలింగ్ నమోదయ్యింది. సాయంత్రం 5 గంటలకే రామనగరలో 78 శాతం, బెంగళూర్‌లో రూరల్‌లో 76 శాతం పోలింగ్ నమోదయ్యింది. చిక్‌బళ్లాపూర్‌లో కూడా 76 శాతం పోలింగ్ నమోదయ్యింది. బెంగళూర్ అర్బన్‌లో మందకొడిగా పోలింగ్ జరిగింది. బెంగళూర్ రూరల్ ప్రాంతాల్లో మాత్రం భారీగా పోలింగ్ నమోదయ్యింది.కర్నాటకలో బీజేపీ విజయం ఖాయమని సీఎం బస్వరాజ్ బొమ్మై విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్‌దే విజయమని మాజీ సీఎం సిద్దరామయ్య ధీమాతో మిగతా 2లో..



# తెలంగాణ పోలీసులు దేశంలోనే బెస్ట్

- శాంతిభద్రతల పరిరక్షణలో మనమే ఫస్ట్
- శాంతిభద్రతలు మెరుగ్గా ఉంటేనే అభివృద్ధి
- పోలీస్ పతకాలను అందిచేసిన మంత్రి మ్మూద్ అలీ

హైదరాబాద్,మే10(యదార్థవాది): దేశంలోనే బెస్ట్ తెలంగాణ పోలీస్ అని హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. తెలంగాణలో శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయని అన్నారు. శాంతిభద్రత పరిస్థితి మెరుగ్గా ఉంటేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు సక్రమంగా జరిగి రాష్ట్రం పురోభివృద్ధిలో పయనిస్తుం దని అన్నారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ 281 మంది పోలీసు అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన పలు సేవా పతకాలను రవీంద్ర భారతిలో ఆయన ప్రదానం చేశారు. కార్యక్రమంలో హోంమంత్రితో పాటు డీజీపీ అంజనీకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీస్‌శాఖ ఆధునీకరణ, పెద్ద ఎత్తున నియామకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఇటీవల ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనరేట్ తరహా భవనం మరెక్కడా లేదని పేర్కొన్నారు. కొత్త పోలీస్ జోన్ల ఏర్పాటు, డివిజన్లు, స్టేషన్లు కొత్తగా ఏర్పాటుతో పాటు నార్కోటిక్స్ కంట్రోల్ విభాగం, ఐ4సీలను సైతం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అత్యంత ఆధునిక పరిజ్ఞానంతో కూడిన కమాండ్ కంట్రోల్ టవర్‌ను సైతం ప్రారంభించుకున్నామన్నారు. రాష్ట్రంలో మెరుగైన శాంతియుత పరిస్థితులు ఉన్నందునే, అనేక మిగతా 2లో..

# టెన్త్‌లో 86.80% ఉత్తీర్ణత

- ఫలితాలు విడుదల చేసిన మంత్రి సబితా
- నిర్మల్ అగ్రస్థానం
- అభినందనలు తెలిపిన మంత్రి ఇంద్రకరణ్
- గురుకుల విద్యార్థులు టాప్

2 లో..



# పంచాయితీ కార్యదర్శులకు భరోసా ఇవ్వాలి

- వెంటనే వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలి
- అసెంబ్లీలో సిఎం ప్రకటనకు అనుగుణంగా చర్యలు
- కెసిఆర్‌కు ఎంపి ఉత్తమ్ కుమార్ బహిరంగ లేఖ

2 లో..





# శ్రీవారిని దర్శించుకున్న గవర్నల్ తమిళసై

తిరుమల,మే10(యదార్థవాది): తిరుమల శ్రీవారిని తెలంగాణ గవర్నర్ తమిళిసై దర్శించుకున్నారు. మే 10వ తేదీ బుధవారం ఉదయం స్వామి వారి వీఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న ఆమెకు టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు గవర్నర్ తమిళిసై మీడియాతో మిగతా 2లో..



# కొత్త జిల్లాల ఉద్యోగులకు శుభవార్త

### హెచ్‌ఆర్ఎ పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు

అమరావతి,మే10(యదార్థవాది): ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లా కేంద్రాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త జిల్లా కేంద్రాల్లో ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఉన్న హెచ్ఆర్ఏ ను 12 శాతం నుంచి 16 శాతానికి పెంచింది. పార్వతీపురం, పాడేరు, అనకాపల్లి, మిగతా 2లో..

# బాధ్యతతో మాట్లాడాలి

- అమర్యాదగా మాట్లాడితే ఊరుకునేది లేదు
- పేడ పిసకడం అలవాటును మరవలేదేమో
- మంత్రి తలసానిపై మండిపడ్డ రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే10(యదార్థవాది): సెక్రటేరియట్ ఎంట్రీ విషయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పేడ పిసికే అలవాటున్న తలసానికి పిసుకుడు గురించే మాట్లాడుతారన్నారు. ఆయనకు అంతగా కోరిక ఉంటే.. ఏం పిసకాలనుకుంటున్నారో, ఎక్కడకు రావాలో తారీఖు చెబితే మిగతా 2లో..

